# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య



www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 02 డిసెంబర్ 2024 , పేజీలు 06




## ఆడియో సాంగ్‌ను ఆవిష్కరించిన

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,01డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలన విజయోత్సవాలు సందర్భంగా ఆదివారం జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సారథి కళాకారులచే రూపొందించిన ప్రజాపాలన ఆడియో సాంగ్‌ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆవిష్కరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారుల చే రూపొందించిన ప్రజాపాలన ఆడియో సాంగ్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రజా పాలన కళా యాత్ర సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో నిర్వహించబడుతున్న ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 వ తేది నుంచి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని మండలాల్లోని ఆయా గ్రామాల్లో,మున్సిపాలిటీలలో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి,గృహ జ్యోతి,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్ల పై కళాకారుల ఆటపాటలతో అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ. తిరుమల,జిల్లా అధికారులు,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆశలను అందుకో లేకపోయిన గుర్తింపు సంఘం

**- సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్**

- కార్మికుల అంశాలపై యాజమాన్యంతో అర కొర చర్యలు
- కార్మికలతో పాటు రిటైర్డు కార్మికుల ఆశలపై నీలి నీడలు
- చైర్మన్ పరిధిలోని అంశాలపై దాటవేసిని అంశాల పై ఒప్పందం కుదిరిందనడం
- ఏరియా ఆసుపత్రిలో పనిచేయని స్కానింగ్ యంత్రంతో ఇబ్బందులు ఎదుర్కోంటున్న గర్భిణి మహిళలు

2లో




## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో వ్యాసరచన పోటీల నిర్వహణ

**నిర్మల్ డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

నేటి నుంచి ఈ నెల 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను



నిర్వహించారు. కేజీబీవి కడెం, లక్ష్మణచందా మండలంలోని వద్యాల్ జెడ్పిహెచ్ఎస్, మామడ జెడ్పిహెచ్ఎస్, కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ టిఎస్ డబ్ల్యూఆర్ఎస్, ముధోల్,తానూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అధికారులు, ఉపాధ్యాయులు అందజేశారు.ఈ వ్యాసరచన పోటీలలో జిల్లా విద్యాధికారి పి.రామారావు,ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దారి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగొండ డిసెంబర్1 సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామంలో సమస్య ఉంది అనిల్



అన్న అని పిలిస్తే 10 నిమిషాల్లో మీ వాగ్ధరి గ్రామానికి వస్తాను.గ్రామస్తుల కోరిక మేరకు వెంటనే స్పందించి గ్రామానికి నాల్గు హైమాస్ లైట్లు పంపిస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారంమండలంలోని వాగ్ధరి నుంచి సావుర్గావ్ గ్రామం వరకు నూతన గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి...

మిగితా..2లో

## ఏటియం చోరీకి యత్నం

**వాంకిడి ,డిసెంబర్ 1,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటియంలో ఆదివారం వేకువజామున చోరీకి విఫలయత్నం జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్లో నందిగామకు చెందిన బండ్ల అబ్రహం. విజయవాడకు చెందిన తుమ్మల మధులు ఏపి పాసింగ్ నంబరుతో గల లారీలో మహారాష్ట్ర వైపు నుంచి వచ్చారు. అర్ధరాత్రి ఏటియంలోకి చొరబడి సుత్తీలు. రాడ్లతో పగలగొట్టి నగదు దోచుకెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ ఏటియం మిషిన్‌ను ధ్వంసం చేసే క్రమంలో అలారమ్ మోగడంతో దుండగులు పారిపోయారు. పెట్రోలింగ్లో ఉన్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను తప్పించుకోకుండా చర్యలు తీసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




## మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి క్రీడలు దోహదం

- సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవాల్లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పేర్కొన్నారు. ప్రజా పాలన ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు సీఎం కప్ పోటీల సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం 2కే రన్ పోటీలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సమీకృత కార్యాలయాల భవన సముదాయం నుండి చౌక్ వరకు 2కే రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు విద్యార్థులు యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

మిగితా... 2లో






## అవార్డు గ్రహీతను సన్మానించిన మేరు సంఘం నాయకులు

**కడెం,డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాజురకు చెందిన మేర కులానికి చెందిన డాక్టర్ కొడిగంటి సన్నిత్ కుమార్ ఇటీవల రియాలిటీ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు అందుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఎలగడప మేరు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘ భవనంలో శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్నిత్ కుమార్ సంఘం అభివృద్ధి కోసం రూ10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మేరు సంఘం నాయకులు మాట్లాడుతూ సన్నిత్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.సన్నిత్ ఇలాంటి ఎన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు రమణ, లక్ష్మణ్, శ్రీనివాస్, గట్ల కృష్ణ, సత్తన్న,రాపర్తి వెంకటేష్, భూమేష్ తదితరులు ఉన్నారు.



సూర్య
సోమవారం 02 డిసెంబర్ 2024

## మానసిక ఉల్లాసానికి,దేహదారుడ్యానికి క్రీడలు దోహదం - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదిటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు లిప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలలి వేడుకలను ప్రభుత్వం పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 2 కే రన్ నిర్వహించామని అన్నారు. 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, యువతను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు, ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో , డీ.వై.ఎస్.ఓ. రమాదేవి పీ.డీలు, పీ.ఈ.టీ.లు, వాలీ బాల్ అకాడమీ క్రీడాకారులు,యువతీ యువకులు , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## వాగ్దారి రోడ్డు నిర్మణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

మొదటి పేజీ తరువాయి...

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి వాగ్ధారి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ఎమ్మెల్యేలను చూసాం ఆడిగాం బ్రతిమిలాడిన కూడా మా సమస్యలను తీర్చలేదని మమ్మల్ని కనీసం గ్రామస్తులుగా కూడా గుర్తించలేదని,ఎన్నికల్లోనే కాకుండా ఎమ్మెల్యే అయ్యాక తానే మళ్ళీ వచ్చి మా 20 ఏండ్ల కలను సాకారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ మీ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని, మీరు సమస్య ఉందని ఎప్పుడూ పిలిచిన 10 నిమిషాల్లో మీ ముందు ఉంటానని,ఆ ఆనాడు కొట్లాడి వెంకటాపూర్,మాదాపూర్ కడం పైన బ్రిడ్జి నిర్మాణం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాథోడ్ సజన్ తిరుమల గౌడ్ రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శివారెడ్డి బాబులాల్ మహేందర్ విలాస్ సురేందర్ వెంకటేష్ మాజీ సర్పంచ్ పివి రమణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో పోలీసు కిష్టయ్య త్యాగం మరువలేనిది-సుంకెట పోశెట్టి

**భైంసా టౌన్,డిసెంబర్ 01,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా అమరుడైన పోలీస్ కిష్టయ్య త్యాగ ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రం అని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి అన్నారు. ఈ సందర్భంగా భైంసా పట్టణంలోని పార్డి బైపాస్‌లో గల బిసి ముదిరాజ్ భవన్ లో భాగంగా పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుంకేట పోశెట్టి మాట్లాడుతూ నాటి కేసీఆర్ పాలనలో పోలీస్ కిష్ఠయ్య ముదిరాజ్ త్యాగాన్ని గుర్తించడంలో వివక్షత చూపినందుకు బీసీలంత కలిసి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించారని తెలిపారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలైన ముదిరాజ్ ముద్దు బిడ్డ పోలీస్ కిస్టయ్య త్యాగాలను గుర్తించి వర్ధంతి,జయంతిలను రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే హైద్రాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణా అమరవీరులైన శ్రీకాంత చారి,పోలీస్ కిష్టయ్య,జయ శంకర్ సార్,కొండ లక్ష్మణ్ బాపూజీ,చిట్యాల ఐలమ్మ, తదితర తెలంగాణ యోధుల కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేసి బీసీ లకు న్యాయం చేయాలనీ,అదే విదంగా బీసీ జనగణన తరువాతనే స్తానిక ఎన్నికలు నిర్వహించాలని అందులో బీసీల జనాభా దామాషా ప్రకారం 60 శాతం రిజర్వేషన్లను అమలు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ నాయకులు చొప్పరి వెంకటేష్,నర్సింలు, గంగాధర్,లక్ష్మణ్,యోగేష్, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల ఆశలను అందుకో లేకపోయిన గుర్తింపు సంఘం - సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్‌లోని యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి,అల్లి.రాజేందర్‌లు మాట్లాడుతూ ఇటీవల కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంపై కార్మికులు అనుకున్న అంశాలపై యాజమాన్యంతో జరిగిన సమావేశంలో ప్రస్తావించకపోవడంతో పనిచేస్తున్న కార్మికులతో పాటు రిటైర్డ్, కాంట్రాక్టు కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేశారని విమర్శించారు. గుర్తింపు సంఘం స్ట్రక్చరల్ సమావేశంలో ప్రస్తావించిన అంశాలు కమిటీలు, చైర్మన్ పరిధిలో అని దాటవేసినా పలు అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పుకోవడం సరైనది కాదన్నారు. మైనింగ్ స్టాప్‌కు ఒప్పుకున్నప్పుడు ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు ఇవ్వడానికి అడ్డంకులు ఏంటన్నారు. కార్పొరేట్‌లో జరిగినట్లు ఏరియాలో జరిగిన సమావేశంలోనూ యాజమాన్యంను పూర్తిస్థాయిలో ఒప్పించలేదన్నారు. చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లను అరకొరగా యాజమాన్యం ఇస్తున్న కూడా పట్టించుకోవడంలేదని మరోవైపు ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ కొరకు గర్భిణీ స్త్రీలు మంచిర్యాల వరకు వెళ్లి వస్తూ ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని కేకే -1 డిస్పెన్సరీలో రక్త పరీక్షలు, ఫిజియోథెరపీ వంటి సేవలను ఏర్పాటు చేసే చర్యలను చేపట్టాలని,కోటర్లు ఎక్కువగా ఉన్నాయని కేకే ఓసి పి కార్మికులకు మునిసిపాలిటీ ప్రకారం ఇంటికిరాయి చెల్లించకపోయినా గతంలో ప్రాతినిధ్య సంఘం ఉండి, ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఎలాంటి ఒత్తిడి చేయకపోవడం సరైనది కాదన్నారు. మరోవైపు కార్మికులు హెల్మెట్, బూట్లు, వస్తువులు భద్రపరచుకోవడానికి సేఫ్టీ లాకర్లు లేక బైకులలో పెట్టుకుంటున్న పట్టించు కోవడంలేదని, గనులపై జరుగుతున్న సేఫ్టీ, మైన్స్ కమిటీ సమావేశాల మినట్స్ నోటీసు బోర్డుపై వేయడం లేదని విమర్శించారు. రిటైర్డ్ కార్మికులు 11వ వేతన ఒప్పందం జరిగిన ఇప్పటివరకు రివైజ్డ్ పెన్షన్ కాక చివరికి యూనియన్ ఆఫీసుల ముందు ధర్నా చేస్తామని అంటున్నా వారి సమస్యను పట్టించుకోకపోవడం వారి లాభాల వాటాను 27న చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు వారి ఖాతాలో జమ చేయకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా గుర్తింపు సంఘం నాయకులు గనిలో పనిచేస్తూ పని ప్రదేశాల్లో సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి అలవాల.సంజీవ్, జడల.ప్రవీణ్, ఆదర్శ లింగాల.రమేష్లు ఉన్నారు.

## పోలీసు ఉద్యోగంలో క్రమశిక్షణ ప్రధానం - బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**మందమర్రి, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

తొమ్మిది నెలల కఠిన పోలీస్ శిక్షణను పూర్తిచేసుకుని నూతనంగా ఉద్యోగంలో చేరిన కానిస్టేబుళ్ళు విధి నిర్వహణలో అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ నూతన కానిస్టేబుళ్లకు సూచించారు. ఆదివారం సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం పోలీస్ స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో సర్కిల్ కు కేటాయించిన 23 మంది కానిస్టేబుల్ల పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కానిస్టేబుళ్ళను ఉద్దేశించి ఏసీపీ మాట్లాడుతూ పోలీసు శిక్షణ పూర్తి చేసుకున్న 23 మంది కానిస్టేబుళ్లను మందమర్రి సర్కిల్ కు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఉద్యోగం సాధించిన కానిస్టేబుళ్ళు విది నిర్వహణలో ప్రజల సమస్యల పరిష్కారంలో రాజీ పడకుండా, బాద్యతాయుతంగా శాంతిభద్రతలు పరిరక్షించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, ప్రజల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా మంచి నడవడికతో ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ మన కర్తవ్యంగా భావించి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,కాసిపేట ఎస్ఐ ప్రవీణ్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా కే. శంకర్

**తలమడుగు ,డిసెంబర్ 1 ,సూర్య మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయుల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు సమస్యలు తీరేలా తోడుగా టీఎస్ యుటిఎఫ్ ఉంటుందని నూతన మండల అధ్యక్షులు కె. శంకర్ అన్నారు.



తలమడుగు మండలంలోని మండల నూతన టిఎస్ యుటిఎఫ్ కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం అందులో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కె.శంకర్ ఎంపీపీఎస్ తలమడుగు, కే.గంగాధర్ ఎంపీపీఎస్ దేవాపూర్ ఉపాధ్యక్షులు నగేష్ ,ప్రజ్ఞ జ్యోతి కోశాధికారి అశోక్, సెక్రటరీ సుభాష్ కార్యదర్శులు సురేష్, అశోక్, నాగేశ్వర్,భారత్, అందులో భాగంగా ఆడిట్ కమిటీ కన్వీనర్ విజయ్ సింగ్, మెంబర్స్ అరుణ్ జడే,ధనుంజయ్,సుభాష్, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ నారాయణ, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ భీమ్రావు అకడమిక్ కమిటీ కన్వీనర్ దివాకర్ ఎన్నుకోవడం జరిగింది.

### రామకృష్ణ శరత్ స్వామీజీకి

## కిష్టాపూర్ గ్రామస్తుల స్వాగతం

**లోకేశ్వరం,డిసెంబర్ 01,సూర్య మేజర్ న్యూస్**



మహారాష్ట్ర సోలాపూర్ జిల్లాలోని ఊలే గ్రామానికి చెందిన రామకృష్ణ శరత్ స్వామీజీ(75)మహారాష్ట్రలోని గోదావరి నది జన్మస్థలం నుండి సైకిల్ యాత్ర బయలుదేరి ఆదివారం లోకేశ్వర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ప్రవేశించగా స్వామీజీని గ్రామస్తులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ హిందూ ధర్మం,హిందుత్వం యొక్క సనాతన వైభవాన్ని ప్రతి గ్రామానికి తెలియజేయాలని ఉద్దేశంతో సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు.

## వాహనాల తనిఖీలో లక్కతో వెళుతున్న బొలోరో జీప్ పట్టుకున్న అటవీ శాఖ అధికారి ఎవరు దయాకర్

**వేమనపల్లి, సూర్య మేజర్ న్యూస్**

ఫారెస్ట్ అధికారులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా రాంపురం కళ్యాణ్ మీదుగా వస్తున్న బోలోరో జీప్ చెక్ చేస్తుండగా అందులో లక్క లక్కని గుర్తించి అందులో ఉన్న జెన్న వెంకటేశ్వర్లు భూపాలపట్నం చత్తీస్గడ్ మహారాష్ట్ర. దిండు చిరంజీవి చెన్నూర్ పననూరి సత్యనారాయణ చత్తీస్గడ్ మహారాష్ట్ర సుధాకర్ రాంపూర్ దహేగాం మండల్ దుర్గం సత్యనారాయణ చత్తీస్గడ్ మహారాష్ట్ర. ఎల్కేశ్వరం మహేష్ కోటపల్లి మండల్ఆరుగురుని అదుపులో తీసుకొని విచారిస్తుండగా రాంపురం కల్లంపల్లి లో లక్క సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నారని కృష్ణ పల్లి రేంజ్ అధికారి దయాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఫ్ స్ ఓ బేగ్ ఎఫ్ బి ఓ సఫియా బేగం బేస్క్యాప్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేలను విమర్శించే నైతిక హక్కు దుర్గం చిన్నయ్యకు లేదు

### - ఆరిజిన్ డెయిరీ ఎండి ఆదినారాయణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు లేదని




అరిజిన్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కందిమల్ల ఆదినారాయణ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తాను ఎమ్మెల్యే అనే భ్రమలో ఉండటం సిగ్గు చేటన్నారు. దుర్గం చిన్నయ్య తన పదవికాలంలో నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. బెల్లంపల్లిలో ఏర్పాటు చేయాల్సిన మెడికల్ కళాశాల చిన్నయ్య అసమర్ధత విధానాల వల్ల మంచిర్యాలకు తరలిపోయిందన్నారు. మహిళల వెంటపడే చిన్నయ్య కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి దుర్గం చిన్నయ్య కు ఉందా అని ఆదినారాయణ ప్రశ్నించారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీని విలీనం చేస్తామని చెప్పిన కేసీఆర్ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని నమ్మించి మోసం చేశారన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో దుర్గం చిన్నయ్య సొంత నెన్నెల మండలం జెండా వెంకటాపూర్ గ్రామం నుంచి సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచే దమ్ముందా అని ఆదినారాయణ చిన్నయ్యను ప్రశ్నించారు. ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా ఎమ్మెల్యే పై, సీఎం పై విమర్శలు చేయడం అనైతికమన్నారు. ఈ సమావేశంలో రామ టెంకి హరిబాబు, చల్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### క్రమశిక్షణతో చదివి

## ఉన్నత స్థానంలో ఉండాలి

### - మంచిర్యాల డీఈఓ యాదయ్య

**శ్రీరాంపూర్, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో ఉండాలని మంచిర్యాల డిఈఓ యాదయ్య తెలిపారు. ఆదివారం నస్పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు తెలంగాణా ప్రజా పాలనా దినోత్సవము సంధర్భంగా పునరుత్పాదక వనరుల శక్తి అనే




అంశం పై నస్పూర్ ఎంఆర్సీలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరీక్షించాడానికి పోటీలు నిర్వహిస్తారని, అందరు క్రమశిక్షణతో చదివి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దామోదర్ రావు, మండల నోడల్ అధికారి రామన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది తదితరు పాల్గొన్నారు. విజేతలుగా మొదటి బహుమతి జడ్పాహెచ్ఎస్ తీగల పహాడ్ పాఠశాల విద్యార్థి రిషిత్, రెండవ బహుమతి జడ్పిహెచ్ఎస్ నస్పూర్ స్కూల్ విద్యార్థి శ్రీసస్య, మూడవ బహుమతి కేజీబీవీ స్కూల్ విద్యార్థి హసీని లకు బహుమతులు డిఈఓ అందించారు.

### రైతులకు ఇచ్చిన హామీల

## అమలులో ప్రభుత్వం విఫలం

**ఉట్నూర్ డిసెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు రైతు దీక్ష నిర్వహించారు.



కార్యక్రమములో ఉట్నూర్ మరియు ఇంద్రవెల్లి మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసి నిండా ముంచిందన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, మహిళలకు తులం బంగారం ఇవ్వకుండా మోసం చేసిన కాగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుది చెప్తారన్నారు. వెంటనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. లేని పక్షంలో పార్టీ అధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమములో నాయకులు జగన్ నాయక్, రమేష్, జగ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

### కూతురి జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణీ

**కాసిపేట, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన మంద ఐలయ్య తన కూతురు జన్మదిన సందర్భంగా గట్రావుపల్లి గ్రామంలో



దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ జన్మదినం అనగానే హడావుడి చేసి వృధా ఖర్చు చేసే బదులు సమాజ సేవ చేయాలని యువకులకు పిలుపునిచ్చారు. తన కూతురి జన్మదినం పురస్కరించుకొని 100 దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దుప్పట్లు పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేసిన ఐలయ్య ను గ్రామ పెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

### కేజీబీవీ బాలికల పాఠశాలను తనఖీ చేసిన ఎంపిఓ ఎంఈఓ

**చింతలమానేపల్లి, డిసెంబర్ 1 , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపీ ఓ, ఎంఈఓ లు ఆదివారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ జయరాజ్ పాఠశాలలో వంటలు చేస్తున్న సిబ్బందికి అలాగే హాస్టల్ వార్డెన్ కు పలు సూచనలు చేశారు. బియ్యం, పప్పులు, కూరగాయలు, పండ్లు తదితర వంట సరుకులను మొదటగా శుభ్రపరిచాకే వంటలు ప్రారంభించాలని, బియ్యంలో ఎలాంటి రాళ్లు, పురుగులు లేకుండా చెరిగి నీళ్లలో శు భ్రంగా కడిగాకే అన్నం వండాలనీ తెలిపారు. తాగు నీటిని, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి ఎంపీఓ, ఎంఈఓ లు భోజనం చేశారు.



### మాలల అస్తిత్వం కోసమే సభ

### - మాల జేఏసీ మండల కన్వీనర్ తొగరు కాంతయ్య

**లక్షెట్టిపేట,డిసెంబర్1,సూర్య మేజర్ న్యూస్**

సబ్బండ వర్గాల ఐక్యత కోసమే మాలల సింహగర్జన సభ అని మండల జేఏసీ కన్వీనర్ తోగరు కాంతయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి మాలలు హలో మాల చలో హైదరాబాద్ సభకు వందలాదిగా వెళ్తున్న బస్సులను అయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండడం కోసమే సభకు తరలి వెళు న్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభజించి పాలించే విధానాన్ని తీసుకొస్తుందన్నారు. వర్గీకరణ వద్దని, కలిసి ఉంటే ముద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల




మహానాడు మండల ప్రధాన కార్యదర్శి బైరం లింగన్న, తొగరు రాజు, తొగరు ప్రసాద్, అలుగునూరి నరేష్, కోడి సూరయ్య, నంది తిరుపతి, బైరం విజయ్ , దాసరి సురేష్ , డానియల్, కోడి రత్నయ్య, కండె మొగిలి తదితరులు పాల్గొన్నారు.

### మాలల సింహ గర్జనకు బయలుదేరిన న్యూ వెల్మల్ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు

**సోన్, డిసెంబర్ 1 సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాదులో ఏర్పాటు చేసిన సింహ గర్జన కార్యక్రమానికి మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన




సంఘ సభ్యులు ఆదివారం పెద్ద ఎత్తున బయలుదేరారు. మాలల సింహ గర్జన సభకు ప్రతి ఒక్క మాల హాజరుకావాలని, బహిరంగ సభను విజయవంతం చేయాలని, వాహనాలను ఏర్పాటు చేసుకొని మాలలు అధిక సంఖ్యలో బయలుదేరారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలోని మాలలు సింహ గర్జనకు అధిక సంఖ్యలో బయలుదేరారు.

### బోథ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బోథ్, డిసెంబర్ 1,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సూది నరేష్ (వి6 వెలుగు) ప్రధాన కార్యదర్శిగా గొడిసెల రమణ గౌడ్ (ముద్ర), కోశాధికారిగా లింగంపల్లి సంతోష్ (ప్రజా పక్షం) లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మల్లెపూల గంగయ్య (ఆంధ్రజ్యోతి) ఇర్ల ఎర్రన్న (మన తెలంగాణ), జగదీశ్వర్ రెడ్డి (నమస్తే తెలంగాణ), రాథోడ్ దేవిదాస్ (నవ తెలంగాణ), మల్లేష్ (ఆంధ్ర ప్రభ) బొనగిరి కార్తీక్ (సాక్షి) పురుషోత్తం (వార్త), నంది కేశ్వర్ (ఈనాడు), సాయిని గంగాధర్ (ప్రభాత సమాచారం), టి,రమేష్ (తెలంగాణ వాణి) కే. ప్రవీణ్ (అరణ్య), తూము సూర్యం (దిశ), మునిగెల శ్రీధర్(ప్రజా శంఖారావం), షేక్ అలీ(ప్రజా జ్యోతి), కుమ్మరి వంశీ (జనం సాక్షి) రాజేష్ (సూర్య), మోహన్ (జర్నలిస్ట్ వార్త) సంతోష్ (మన చౌరస్తా),మంచికుంట సతీష్ (హన్స్ ఇండియా), వర ప్రసాద్ (సాక్షర)లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం తో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.




# సరస్వతి శిశుమందిర్ విద్యార్థుల అ'పూర్వ' కలయిక



**మందమర్రి,డిసెంబర్1,సూర్యమేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 2001-02 వ సంవత్సరంలో పదోవ తరగతి చదివిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఇన్ని ఏళ్ల తర్వాత జీవన ప్రయాణంలో బిజీగా ఉంటున్న వీరంతా ఒక్క చోటికి చేరి ఒకింత ఆశ్చర్యానికి లోనై యోగక్షేమాలు తెలుసుకుని ఆత్మీయ పలకరింపులతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వాళ్ల వయసును మర్చిపోయి మళ్ళీ పాతికేళ్ల క్రితం ఎలా అయితే ఆకతాయిగా ఉన్నారో అదే తరహాలో ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటూ ఉల్లాసంగా, ఉత్సాహంగా సందడి చేశారు. 80 మంది విద్యార్థులు ఆనాటి విద్యార్థులు ఒకే వేదిక మీద కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు. నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి వారిని గౌరవించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రుల ఆశీస్సుల మేరకు వారి వారి స్థాయిలలో జీవితంలో స్థిరపడం జరిగిందని తెలిపారు. గురువులను, చిన్ననాటి స్నేహితులను ఒకే వేదిక మీద కలవడం మాకు చక్కటి ఉత్సాహంతో పాటు గర్వంగా ఉందని తెలిపారు. మా పూర్వ విద్యార్థుల తరఫున పాఠశాలకు తగిన సహాయక సహకారాలను తప్పక అందిస్తామని వారు హామీ ఇచ్చారు. పాఠశాలలో వారు స్నేహితులతో కలిసి చేసిన చిలిపి చేష్టలు కుశల సమాచారాలను పంచుకొని ఆడి పాడి పులకించిపోయి, తమ జీవితంలో మరచిపోలేని మధురమైన జ్ఞాపకంగా నిలుపుకుని, సాయంత్రం భారమైన హృదయాలతో మరోమారు వీడ్కోలు తెలుపుకున్నారు. ఈ సమ్మేళనంలో రిటైర్డ్ ప్రధాన చార్యులు రావుల సుధాకర్, మంచిర్యాల విభాగం అకాడమిక్ ఇన్చార్జి పుదారి సత్యనారాయణ, సరస్వతి విద్యా పీఠం మంచిర్యాల జిల్లా సహ కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, మంచిర్యాల విభాగ్ ఆడిటర్ తొగరి పెంటయ్య, ప్రస్తుత ప్రధాన చార్యులు కె శిరీష, సహచార్యులు ఎం సింహాచలం, ఎం కృష్ణమాచార్యులు, ఈశ్వరి మాతాజీ, వి వేణుమాధవ్, డి నాగరాజు, బి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, పాఠశాల సహచర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు జిల్లాను విద్య రంగంలో

# అగ్ర స్థానంలో నిలపాలి

**కడెం,డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లాను విద్యావ్యవస్థలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగ ప్రజా ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగ ఆదివారం కడెం మండల కేంద్రంలోని కేజీబీవీ తోపాటు మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్



బాలికల గురుకుల పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాలు,విద్యారంగం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలను డిఈఓ సందర్శించి పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన నిర్మల్ జిల్లాను విద్యార్థులు రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. అందుకోసం విద్యార్థిని,విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలన్నారు. అనంతరం ఆయ పాఠశాలల వంటగదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి లింబాద్రి,ఎంఈఓ షేక్ హుస్సేన్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కాలువలో పడ్డ దుప్పిని

# కాపాడిన ఆటవి అధికారులు

**వాంకిడి ,డిసెంబర్ 1,సూర్య మేజర్ న్యూస్**



వాంకిడి మండలంలోని చిన్న వాంకిడి గ్రామ సమీపంలో గల కొమురంభీం ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు పడ్డ దుప్పిని ఆదివారం అటవి శాఖ అధికారులు కాపాడారు. అడవి ప్రాంతం నుంచి దారి తప్పి వచ్చిన దుప్పి కాలువలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించడంలో డిప్యూటి రేంజర్ ఝాన్సి లక్ష్మి, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుప్పిని కాలువ నుంచి తాళ్ల సాయంతో బయటికి తీశారు. ఎస్ఆర్వో గోవింద్ చంద్ సర్దార్ ఆదేశాల మేరకు దుప్పిని అటవి ప్రాంతంలోకి తరలించినట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కాసిపేట, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2001 - 2002 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు గెట్ టు గెదర్ పార్టీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ జీవిత విషయాలను పంచుకున్నారు.పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తదనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.కార్యక్రమంలో పూర్వ గురువులు,విద్యార్థులు పాల్గొన్నారు.



### మాలల సింహగర్జనకు బయలుదేరిన బెల్లంపల్లి నియోజకవర్గ కుల బాంధవులు...

**బెల్లంపల్లి, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపుమేరకు హైదరాబాద్ పరేడ్ మైదానంలో జరగబోయే మాలల సింహ గర్జన సభకు బెల్లంపల్లి నియోజకవర్గం నుండి 20 బస్సులలో బయలుదేరిన బెల్లంపల్లి కుల బాంధవులు, మరియు మాల మహానాడు నాయకులు మరియు ప్రజలు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కుంభాల రాజేష్, కాసర్ల యాదగిరి, నాయకులు సబ్బని రాజనర్సు, తొగరి సత్యనారాయణ, ఆసాది మధు తదితరులు పాల్గొన్నారు.

## బదీలిపై వెళ్తున్న వారికి ఘన సన్మానం

**శ్రీరాంపూర్, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదీలిపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ముత్యాల సంపత్, కర్రె రమణ, సిరంగి చంద్రప్రకాష్ లు బదీలిపై ములుగు, భూపాలపల్లి జిల్లాలకు వెళ్తున్న సందర్భంగా వారికి, సింగరేణిలో విధులు నిర్వహించి రిటైర్మెంట్ ఐన ఇరుకుల రాములు, అపరాధ శ్రీనివాస్ లను వాకర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్యానించారు. ఈ కార్యక్రమంలో బండ రవి, కుసి తిరుపతి, జక్కుల కుమార్, రాజేందర్, గట్టు సదానందం, తదితరులు పాల్గొన్నారు.



### సింహాగర్జనకు

# భారీగా తరలిన మాలలు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన, హాలో



మాల చలో హైదరాబాద్ మాల సింహగర్జనకు, మున్సిపాలిటీ నుండి మాల బాంధవులు భారీగా తరలి వెళ్లారు. సీసీసీ కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాల నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదంటూ గతంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ అవసరం లేదని, ఉప కులాలన్నీ విద్యా, ఉద్యోగ, రాజకీయం తదితర రంగాల్లో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు.గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వర్గీకరణ నిలిపివేయకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు జింజుపెల్లి నర్సింగ్, తలారి రాజు, గుమ్మడి శ్రీను,గోసిక మనోజ్, గరిసే రామస్వామి,బోడ మోహన్, చీదురు సంతోష్, జివాజీ నందయ్య తదితరులు, పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 02 డిసెంబర్ 2024

# జిల్లాలో విద్యారంగ అభివృద్ధి దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి**

**1 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**








జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖను పటిష్టం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తి కావస్తుందని, ఈ సంవత్సర కాలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్, ఉన్నత పాఠశాలల లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు విద్యాబోధన కొరకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో భాగంగా 281 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. దాదాపు 340 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం జరిగిందని, ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పాఠశాలకు ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లితండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడా, సంగీతం ఇతర రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆసిఫాబాద్ మండల విద్యాధికారి రాథోడ్ సుభాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సందర్శన

**- చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్‌బీ రాజా రమేష్**

**రామకృష్ణాపూర్,**

**డిసెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కార్యక్రమాన్ని నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చెన్నూర్ నియోజకవర్గంలోని బాల్క సుమన్ ఆదేశానుసారం ఆదివారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో చెన్నూరు నియోజవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ స్థానిక రామకృష్ణాపూర్లో ఉన్న గురుకుల పాఠశాలను సందర్శించి, పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యను ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని గడిచిన 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటన జరిగాయని మండి పడ్డారు. పాలనను గాలికి వదిలేసి, నేర పూర్తి నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన పెట్టుకుంటుందని ఆరోపించారు. గురుకుల బాట కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేయడం కాదు ఇబ్బంది పడుతున్నటువంటి విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని ఎటువంటి ఇబ్బంది అయినా మేము ఉంటామని, ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడినటువంటి సరైన ఆహారం అందించేంతవరకు వారికి నాణ్యమైన విద్య అందించేంతవరకు కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి వారి వెనుక పడతామని విద్యార్థులకు భరోసా కల్పించడానికే అని అన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని ముఖ్యమంత్రి ఢిల్లీకి తిరిగె సమయం సరిపోతలేదని దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్న ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి విద్యార్థుల ప్రాణాలను కాపాడే అవగాహన లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం నుండి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, పార్టీ కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, అనిల్ రావు. పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్, గడ్డం విజయలక్ష్మి, అలుగుల శ్రీలత, పారుపల్లి తిరుపతి, కోఆప్షన్ సభ్యులు రజియా. సీనియర్ నాయకులు జక్కన బోయిన కుమార్, రామిడి కుమార్ అలుగుల. బొమ్మ భూమయ్య గౌడ్, నందిపేట సదానందం, ఎల్లబెల్లి మూర్తి, దాసరి రాకేష్., అర్నె సతీష్, వేనంక శ్రీనివాస్, చంద్ర కిరణ్ , జాన రాజశేఖర్, ఆశనవేణి సత్యనారాయణ, పిల్లి సతీష్, సాంబార్ శేఖర్. లక్ష్మి కాంత్. కలీం, మనీ, మహిళా నాయకురాల్లు జింజిపెల్లి సౌందర్య, యూత్,విద్యార్థి, మహిళా నాయకురాళ్ళు తదితర్లు పాల్గొన్నారు.

## మాదిగలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**- మేమెంత మందిమో మాకంత వాటా ఇవ్వాల్సిందే**

**- ఏబీసీడీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి**

**- ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెనిగారపు మురళికృష్ణ**

**లక్షెట్టిపేట,డిసెంబర్1,సూర్య మేజర్ న్యూస్**

మాదిగలను తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తుందని, మేమెంత మందిమో మాకంత వాటా దక్కాల్సిందేనని, ఏబీసీడీ



వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెనిగారపు మురళికృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ.. ఈ నెల 5న ఎంఆర్పీఎస్ పట్టణ, మండల కమిటీలు వేస్తున్నామని, సీనియర్ నాయకులు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. మా వాటాను మేమడుగుతుంటే కొంతమంది ఎందుకు గగ్గోలు పెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సమ న్యాయం కావాలనే సుప్రీం కోర్టు ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, సుప్రీం కోర్టు తీర్పును అందరు గౌరవించాలన్నారు. తెలంగాణ సర్కార్ ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని అయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఉద్యమాలకు మాదిగ - మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ, కల్లేపల్లి విక్రం, తోటపల్లి మహేందర్, బెడిగం రాజశేఖర్, కమటం ప్రవీణ్, దర్శనాల నవీన్, బడుగు రాజేష్, బోనగిరి దుర్గా ప్రసాద్, బోనగిరి మహేష్, రేగుంట సుధాకర్, అల్లంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**నిర్మల్ డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని 14వ వార్డు విద్యానగర్ కాలనీలో ఆదివారం



మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పరంగా ఖాళీ ప్లాట్లలో, డ్రైనేజీ వెంబడి పిచ్చి మొక్కలు గుబురుగా పెరగడంతో పిచ్చి మొక్కలను తొలగించి వార్డును శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. త్వరలోనే డ్రైనేజీ రోడ్డు సమస్యలు పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆలయ ధర్మకర్తలు

**నిర్మల్ డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట అయ్యప్ప ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోద మురళీధర్ రెడ్డి దంపతులు ఆదివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మండల దీక్ష ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా డిసెంబర్ 1వ తేదీ నుంచి జనవరి 13 వరకు నిత్య అన్న ప్రసాద వితరణ కొనసాగుతుందని తెలిపారు.

సూర్య
సోమవారం 02డిసెంబర్ 2024

# పోలీసుల స్పెషల్ డ్రైవ్ 'ఆపరేషన్ చబుత్ర'





**- అర్ధరాత్రిలో అనవసరంగా బయట తిరిగితే చర్యలు**
**- సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి,డిసెంబర్1,సూర్యమేజర్ న్యూస్**
సోషల్ మీడియాలో వస్తున్న రూమర్లకు చెక్ పెట్టేందుకు,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆపరేషన్ చబుత్ర పేరుతో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి పట్టణంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పట్టణంలోని వివిధ కాలనీలలో యువకులు అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. శనివారం అర్ధరాత్రి పట్టణంలో సర్కిల్ పరిధిలోని 5 గురు ఎస్సైలు,25 మంది పోలీసు సిబ్బందితో మొత్తంగా 5 పెట్రోలింగ్ పార్టీలుగా ఏర్పడి పట్టణాన్ని అష్టదిగ్బంధం చేసి రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా,అనవసరంగా తిరుగుతూ అనుమానాస్పదంగా మెసిలిన 35 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు పోలీసులు. వీరి నుంచి 15 బైకులు,1 కార్ స్వాధీనం చేసుకున్నారు.తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అర్ధరాత్రి పట్టణంలోని పలు కాలనీలలో అరుగుల మీద బాతకానీలు చేస్తూ రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ గొడవలు సృష్టిస్తున్నవారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ ఆపరేషన్ లో ఎస్సై రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ ఐఎన్టియుసి నాయకుని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్.**
క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఐఎన్టియుసి సీనియర్ నాయకులు ఆకుల రాజన్న రిటైర్మెంట్ ఫంక్షన్ కు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ పిన్నింటి రఘునాథ



రెడ్డి, సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మన్న, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్ కట్ల రమేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్,14వ వార్డు కాంగ్రెస్ నాయకుడు సంఘ రవి యాదవ్, రామ్ సాయి శాలువాతో సన్మానించి పదవి విరమణ పొందిన ఆకుల రాజన్న నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అమరుడు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి

**నేరడిగొండ డిసెంబర్1 సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ తొలి అమరుడు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఆదివారం రోజున మండలం కుమారి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారి త్యాగానికి స్మరించుకుని ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీంద్ర శివయ్య జిల్లా ఉపాధ్యక్షులు మందుల రమేష్ ముదిరాజ్ సంఘ ప్రెసిడెంట్ సుంకర రాములు రమణయ్య పోసులు పెద్దలు గంగాధర్ నదిపెన్న ముదిరాజ్ కుల పెద్దలందరూ పాల్గొన్నారు.

## గుట్టపై వెలసిన కంకాలమ్మ కేతేశ్వరస్వామి జాతర



**కౌటాల 1డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**
కంకాలమ్మ కేతేశ్వరస్వామి ఆలయం స్వయంభూ క్షేత్రంగా పేరుగాంచింది. దశాబ్దాల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ఒకే రాత్రిలో చేపట్టారని పూర్వీకులు చెబుతుంటారు.నాటి కాకతీయుల కాలం నాటి నిర్మాణం. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పురాతనమైన ఆలయం. మహేంద్రుల కులదైవం. కోరి వచ్చిన భక్తుల పాలిట కొంగుబంగారంగా విలసిల్లుతున్న పురాతన క్షేత్రం.అదే కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో స్వయంభూగా వెలసిన శ్రీ కంకాలమ్మ కేతేశ్వర స్వామి ఆలయం. ఎంతో ప్రాశస్త్యం కలిగి ఉన్న ఈ ఆలయం ఎత్తైన గుట్టపై వెలసింది.ఇక్కడికి వచ్చి పూజలు చేస్తే తమ కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. అటు వ్యవసాయ పనులను ప్రారంభించే ముందు రైతులు ఇక్కడి దేవతలకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.కార్తీక మాసాంతంలో ఇక్కడ పెద్ద ఎత్తున జాతర కూడా నిర్వహించడం విశేషం. ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి దేవతలను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కుటుంబ సమేతంగా కంకలమ్మ వారిని దర్శనం చేసుకున్నారు,డీఎస్పీ రామానుజన్ , సిఐ ముత్యం రమేష్, ఎస్సై మధుకర్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు




**నిర్మల్ డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఆదివారం విగ్రహా జిల్లా కోర్ కమిటీ సభ్యులు నిర్వహించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో పలు కూడళ్లతో పాటు టీఎన్జీవో సంఘభవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.నిర్మల్ జిల్లాకేంద్రంలో పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.పుట్టిన రోజు సందర్భంగా

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**నిర్మల్,డిసెంబర్ 01,సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కలం స్నేహం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కదారి దశరథ్ కూతురు జాహ్నవి పుట్టినరోజు సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్,స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలం స్నేహం అధ్యక్షులు దేవి ప్రియ,కో ఆర్డినేటర్ రాము,ఆరోగ్య కార్యకర్త అనురాధ,నగేశ్,ఉపాధ్యాయులు సుదర్శన్,రిషిత,నచికేత్ వృద్ధులు పాల్గొన్నారు.

## అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**నిర్మల్ డిసెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**
అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని నాగదేవత ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి నెల అమావాస్య రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందులో సభ్యులు కోటగిరి గోపి, కందుల శేఖర్,నందకిషోర్,శ్రీనివాస్,కిరణ్, వెంకట్, రాజేశ్వర్, రవి తదితరులున్నారు.

## మాలల సింహగర్జనకు బయల్దేరిన మండల వాసులు

**నేరడిగొండ ,డిసెంబర్1 ,సూర్య మేజర్ న్యూస్**
హైదరాబాద్ లో జరగనున్న మాలల సింహగర్జ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాల కులనాయకులు ఆదివారం రోజున ఉదయం నెరడిగొండ నుండి బయల్దేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మాల ఆత్మగౌరవాన్ని కాపాడుటకై మాలల హక్కుల సాధన కోసం పోరాడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాల కుల సంఘాల నాయకులు ఉన్నారు.

## పెద్దపులి,చిరుత సంచారంపై గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వాంకిడి ఎస్ఐ ప్రశాంత్

**వాంకిడి ,డిసెంబర్ 1,సూర్య మేజర్ న్యూస్**



వాంకిడి మండలంలోని చౌపన్ గూడ, బండకాస,దాభ, ఖానాపూర్ అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచారంతో ప్రజలు వణికిపోతున్నారు. ఆదివారం దాబా గ్రామ పట్టణ ప్రాంతంలో పెద్దపులి 5 పశువులపై దాడి చేసి గాయపరిచిన విషయం తెలిసిందే.. దీంతో అటవీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దాబా బంద కాసా, చౌపన్ గూడ,ఖానాపూర్ , గోయేగామ్ అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం ఐదు తరువాత ఉదయం 6 లోపు ఎవ్వరూ ఒంటరిగా తిరొగొద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితిలో మాత్రమే బయటకు రావాలని, అప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాత్రి సమయంలో పశువులను నివాస ప్రాంతాలకు దూరంగా విడిచి పెట్టొద్దని సూచించారు..పెద్దపులి ఆచూకీ కోసం అటవీ శాఖా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అప్పటి వరకు అటవీ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెద్దపులి,చిరుత సంచారం గురించి తెలిస్తే వాంకిడి ఎస్సై ఫోన్ నెం. 87126 70531 సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు సహకరించాలని కోరారు.